


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 30 నవంబర్ 2025 పేజీలు 8




# అత్యంత పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

- రైతు సేవా కేంద్రాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి
- గోనె సంచులకు కొరత లేకుండా పకడ్బందీ చర్యలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ రూరల్, నవంబర్ 29, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఖరీఫ్ సీజన్ (2025-26)కు సంబంధించి అత్యంత పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శనివారం

జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ రూరల్

నిడమానూరు, ఎనికేపాడు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించి.. వారితో మాట్లాడారు. ధాన్యాన్ని విక్రయించడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. ఎనికేపాడులోని వీరయ్య రైస్ మిల్లును తనిఖీ చేసి కార్యకలాపాలను 2



# కూటమి పేదల పక్షపాతి ప్రభుత్వం

## సామాన్యుల వైద్యం కోసం రూ.5కోట్ల ఆర్థిక సాయం - రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అని, మచిలీపట్నం నియోజకవర్గంలో సామాన్య ప్రజల వైద్య ఖర్చుల కోసం పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ కింద 5 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం మంత్రి మచిలీపట్నం నగరంలోని బృందావన్ థియేటర్ వద్దగల తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం 26 మంది పేద ప్రజలకు 15.63 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలో మిగతా 2లో

# సైకిల్ వాడి

## వాయు నాణ్యత పెంచాలి

సామాజిక హైజిన్ ఇతివృత్తంతో పనిచేస్తున్నాం

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



2

# ప్లాన్లు లేని నిర్మాణాలు కూల్చివేత






- అమ్మటం, కొనటం, ఇంటి పన్నులో పేరు మార్పులు జరగవు
- నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకొని భవనాలను క్రమబద్ధీకరించుకోవాలి
- వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పరిధిలో గల ప్లాన్ లేని నిర్మాణాలు తొలగించాలని విజయవాడ నగరపాలక సంస్థ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం కమిషనర్ ఆదేశాల మేరకు లబ్బీపేట, పటమటలోని అనాధి కార ఇళ్లను, షాపులను తొలగించారు పట్టణ ప్రణాళిక సిబ్బంది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో ఏవైనా అనధికార నిర్మాణాలు, లేదా భవన మార్పులు, అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. భవనానికి ప్లాన్ లేకపోతే అమ్మటం, కొనటం, ఇంటి పన్నులో పేరు మార్పు జరగవని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనధికార భవనాలను క్రమబద్ధీకరించుటకు "భవన క్రమబద్ధీకరణ పథకం - 2025"ను జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్.నెం.225, ఎంఎ&యుడి(ఎం) విభాగం, తేదీ: 12.11.2025 ప్రకారం అమలు చేస్తోంది. ఈ పథకం కింద 1985 జనవరి 1వ తేదీ తర్వాత నుండి 2025 ఆగస్టు 31వ తేదీ వరకు నిర్మించబడిన అనధికార భవనాలు, లేదా ఆమోదిత నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా నిర్మించబడిన మిగతా 2లో...

# పుదుచ్చేరిలో ప్రాంతీయ పెట్టుబడిదారుల అవగాహన సెమినార్









**విజయవాడ, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఎస్ఇబిఐ) ఆధ్వర్యంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఇ) పుదుచ్చేరిలో అవగాహనపై నిర్వహించిన హై-ఇంపాక్ట్ రీజినల్ ఇన్వెస్టర్ సెమినార్ (ఆర్ఐఎస్ఏ)ను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ సెమినార్ దేశవ్యాప్తంగా ఆర్థిక అక్షరాస్యత, పెట్టుబడిదారుల్లో అవగాహన, పెట్టుబడిదారుల రక్షణను బలోపేతం చేయడం లక్ష్యంగా భాగస్వామ్య చొర వగా ముందుకు వచ్చింది. ఈ సెమినార్‌లో సివిల్ సర్వెంట్లు, ప్రస్తుత, కొత్తగా ప్రవేశిస్తున్న పెట్టుబడిదారులు, విద్యార్థులు, నిపుణులు, సామాజిక వర్గాల ప్రతి నిధులు వంటి విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన విభిన్న ప్రేక్షకులు పాల్గొన్నారు. సదస్సును ప్రారంభిస్తూ, తుహిన్ కాంత పాండే, చైర్మన్, సెబీ కీలకోపన్యాసం చేశారు. "పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకు పారదర్శకమైన, బలమైన, న్యాయమైన నియంత్రణ వ్యవస్థను రూపుదిద్దడంలో సెబీ యొక్క అచంచల నిబద్ధతను ఆయన నొక్కిచెప్పారు. పెట్టుబడిదారుల రక్షణ, మార్కెట్ సమగ్రత అత్యంత కీలకమని ఆయన హైలైట్ చేశారు. మొత్తం మార్కెట్ పర్యా వరణ వ్యవస్థకు ప్రయోజనం చేకూర్చే పెట్టుబడి సంస్కృతిని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని సెబీ చైర్మన్ ప్రతిపాదించారు. అలాగే, యుపిఐ ఐడిల ప్రమాణి కతను ధృవీకరించడం, రిజిస్టర్డ్ మధ్యవర్తుల బ్యాంక్ వివరాలను పరిశీలిం చడం కోసం పెట్టుబడిదారులకు సహాయపడే 'ఎస్ఇబిఐ చెక్' ఫీచర్‌ను కూడా పాండే ప్రేక్షకులకు వివరించారు.

తన ప్రారంభోపన్యాసంలో, ఆశిష్ కుమార్ చౌహాన్, ఎండీ & సీఈవో, ఎన్ఎస్ఇ ఇలా పేర్కొన్నారు, పెట్టుబడిదారుల విద్య, అవగాహన, రక్షణకు దారి చూపడం ఎన్ఎస్ఇ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశంలో నమోదైన పెట్టుబడిదారుల సంఖ్య 12.2 కోట్లకు చేరుకోవడం ద్వారా భారత పెట్టుబడిదారుల సముదాయం వేగంగా విస్తరిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా అక్షరాస్యత కలిగి ఉన్న పెట్టుబడిదారుడు మోసాలు, మోసపూరిత చర్యల నుండి తమను తాము రక్షించుకునేందుకు శక్తివంతమైన కవచంలా నిలుస్తారని, అలాగే వారి దీర్ఘకాలిక ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తారని ఆయన నొక్కిచెప్పారు. శ్రుతి ఎస్. యరగట్టి, ఐపీఎస్ - సైబర్‌క్రైమ్, పుదుచ్చేరి, డిజిటలైజ్డ్ లావాదేవీలు విస్తరిస్తున్న ఈ యుగంలో అత్యంత కీలకమైన అంశమైన సైబర్‌క్రైం అవగాహనపై సమగ్ర సదస్సు నిర్వహించారు. ఆన్లైన్ మోసాల నుండి సురక్షితంగా ఉండేందుకు అవసరమైన సూచనలు, జాగ్రత్తలను ఆమె హాజరైన వారికి వివరంగా తెలియజేశారు. సూరజ్ మోహన్, రీజనల్ డైరెక్టర్, సెబీ ఎస్ఆర్ఓ, పెట్టుబడిదారులకు అందుబాటులో ఉన్న నియంత్రణ చట్రం, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలను ఉద్దేశించి ప్రసంగించారు. పెట్టుబడిదారుల సాధికారత పట్ల ఎన్ఎస్ఇ నిబద్ధత ఆర్థిక చేరిక, పెట్టుబడిదారుల భద్రత పట్ల నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లోతుగా పాతుకుపోయిన నిబద్ధతను సెమినార్ హైలైట్ చేసింది:

– పెట్టుబడిదారుల అవగాహన కార్యక్రమాలు (ఐఏపి లు): ఎన్ఎస్ఇ తన విద్యా కార్యక్రమాలను వేగవంతం చేస్తోంది. ఎఫ్ వై26లో ఇప్పటివరకు (31-అక్టోబర్-25 నాటికి) 14,487 ఇన్వెస్టర్ అవగాహన కార్యక్రమాలు (ఐఏపిఎస్) నిర్వహించి, దాదాపు 7.8 లక్షల మందికి చేరుకుంది. ఇది ఆర్థిక అక్షరాస్యతను విస్తరించడంలో వారి నిబద్ధతను స్పష్టంగా తెలియజేస్తుంది.

– ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ ఫండ్: ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ ఫండ్ (31-అక్టోబర్-25 నాటికి) ?2,719 కోట్ల కార్పస్‌తో నిలిచింది, ఇది పెట్టుబడిదారుల డబ్బును కాపాడటానికి బలమైన నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

– **పబ్లిక్ అవుట్ రీచ్ :** పెట్టుబడిదారుల అవగాహనను మరింత బలోపేతం చేస్తూ, కౌన్ బనేగా కరోడ్ పతి వంటి ప్రముఖ ప్లాట్‌ఫారమ్‌లతో ఎక్స్ఛేంజీ సహకరిస్తూనే ఉంది, సాంప్రదాయ, నూతన మీడియాలో ప్రకటనలను ప్రభావితం చేస్తుంది. ఆర్ఐఎస్ఏ సెమినార్ సెక్యూరిటీల మార్కెట్‌పై సమగ్ర అవగాహనను అందిస్తూ, ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి ప్రణాళికా ప్రక్రియ, ఈక్విటీలు, బాండ్లు, మ్యూచువల్ ఫండ్లు, ఆర్ఇఐటిలు, ఐఎన్ విఐటిలు వంటి వివిధ పెట్టుబడి సాధనాలపై కీలక అంశాలను కవర్ చేసింది. అదనంగా, మోసాలు, స్కామ్‌లు, నకిలీ, తప్పుడు సమాచారం నుండి పెట్టుబడిదారులు తమను తాము ఎలా రక్షించుకోవాలో స్పష్టమైన మార్గదర్శకాలను అందించింది. కార్యక్రమం అంతటా సాగిన ఇంటరాక్టివ్ ప్రశ్న, సమాధాన సెషన్, ఎన్ఎస్ఇ క్విజ్ పాల్గొనేవారి ఆసక్తిని పెంచి, చురుకైన భాగస్వామ్యంతో సెమినార్‌ను విజయవంతంగా ముగించింది.

# నియోజకవర్గ అభివృద్ధికి పి- 4 కార్యాలయం దోహదం

**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు లో నూతనంగా ఏర్పాటు చేసి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయాన్ని శనివారం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మానస పుత్రిక ఈ పి-4 కార్యక్రమమని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి పి-4 ద్వారా మరింత బలం చేకూరుతుందన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి పనులు ఈ కార్యాలయం నుండి రూపకల్పన చేసి ప్రజలకు మేలు చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా మరింత చేరువ కావడానికి ఈ కార్యాలయం ఉపయోగపడుతుం దని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మార్గదర్శకులు ద్వారా పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చడానికి ఈ పి-4 కార్యాలయం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎంతో గొప్ప ఆలోచనతో తన కార్యాచరణను చేస్తున్నారని, పి-4 కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత



చేరువ కావడం గొప్ప విషయం అని పేర్కొంటూ, పేద ప్రజలను ఆదుకునే విధంగా ఈ పథకం ఉంటుందన్నారు. పామర్రు నియోజకవర్గంలో ఇప్పటికే ఎమ్మెల్యే కుమార్ రాజా పి-4 పథకం ద్వారా ఎంతోమందిని ఆదుకున్నారని కోరుకుంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆయన అభినందించారు. ఈ



కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, పామర్రు మువ్వ ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ లు జన్ను శోభన్ బాబు, దోనేపూడి శివరామయ్య, కొండ ప్రవీణ్, గ్రామ సర్పంచ్ కేతావత్తు కస్తూరి, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే కుమార్ రాజా ఈ కార్యాలయాన్ని ప్రారంభించి, అనంతరం కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# పీరమల్ ఫైనాన్స్ ఆంధ్రప్రదేశ్‌లో విస్తరణ

## 028 ఆర్థిక సంవత్సరం నాటికి మొత్తం రూ. 1.5 లక్షల కోట్ల ఏయుఎం లక్ష్యం

**అమరావతి, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన విస్తరణను ప్రకటించింది. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.1.5 లక్షల కోట్ల ఏయుఎం సాధించడం కంపెనీ లక్ష్యం. కంపెనీ యొక్క గృహ రుణాలు, ఎంఎస్ఎంఈ ఉత్పత్తుల కోసం రాష్ట్రం అత్యంత ముఖ్యమైన మార్కెట్‌గా కొనసాగుతోంది. 38,000 మందికి పైగా కస్టమర్లకు సేవలందిస్తున్న 30 బ్రాంచ్‌లు సహ రాష్ట్రవ్యాప్తంగా వైజాగ్, విజయవాడ, రాజమండ్రి, కర్నూలు వంటి నగరాల్లో విస్తరించిన 27 బ్రాంచ్‌ల నెట్‌వర్క్ ఈ లోన్ పోర్ట్‌ఫోలియోను సమర్థంగా నిర్వహిస్తోంది. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగంలో రుణాల కోసం డిమాండ్ మరింత బలంగా ఉంది. కంపెనీ తన ప్రధాన ప్రచార కార్యక్రమం "హమ్ కాగజ్ సే జ్యాదా నీయత్ దేఖ్తే హై (మేము పేపర్ కంటే ఎక్కువ మంచి ఉద్దేశం చూస్తాము)" తాజా దశను కూడా ఆవిష్కరించింది. భారత్ అంతటా కుటుంబాలు, చిన్న వ్యాపారుల కోరికలు, ఎదగాలనే ఆశయాలను ప్రతిబింబించే మూడు కొత్త ఫిల్మ్‌లు ఇందులో భాగంగా ఉన్నాయి. పీరమల్ ఫైనాన్స్ రిటైల్ ఏయుఎం ఇప్పటికే రూ.75,000 కోట్లు దాటింది - ఇది నాలుగు సంవత్సరాల్లో మూడున్నర రెట్లు వృద్ధిని నమోదు చేసింది. 2026 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.1,00,000 కోట్లను దాటాలనే లక్ష్యంతో కంపెనీ ముందుకు సాగుతోంది. పండుగ కాలంలో రిటైల్ రుణ పంపిణీలు 45 శాతం పెరిగాయి. సబ్-అర్బన్ మార్కెట్ల నుండి గృహ, వ్యక్తిగత, వ్యాపార రుణాల కోసం పెరిగిన డిమాండ్ వల్ల ఇది సాధ్యమైంది. ఎఫ్ వై26 ప్రథమార్థంలో కూడా 32 శాతం వృద్ధిని నమోదు చేసింది. డిజిటల్ పరిష్కారాలు, వ్యక్తిగత సేవల సమపాళ్ల సమ్మేళనమైన "హై-టెక్, హై-టచ్" మోడల్ ద్వారా కంపెనీ విస్తరణ కొనసాగుతోంది. జగదీప్ మల్లారెడ్డి, సీఈవో - రిటైల్ లెండింగ్, పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ మాట్లాడుతూ "భారతదేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఎన్‌బిఎఫ్‌సిలలో ఒకటిగా, మా రిటైల్ ఫ్రాంచైజీ విస్తృతంగా బలపడుతోంది. ఆంధ్రప్రదేశ్ వంటి మార్కెట్లలో విస్తృత అవకాశాలు కనిపిస్తున్నాయి. సెమీ-అర్బన్, కొత్తగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు మా వృద్ధిని నడిపిస్తున్నాయి. సాంప్రదాయ పేపర్‌వర్క్ లేని కస్టమర్లకూ సరళమైన, పారదర్శకమైన, నమ్మదగిన క్రెడిట్ పరిష్కారాలను అందించడం మా లక్ష్యం. మా హై-టెక్, హై-టచ్ మోడల్ ద్వారా కస్టమర్లతో మా అనుబంధం బలపడుతోంది. వారికి నిజంగా అవసరమైన సేవలను అందించడానికి ఇది దోహదపడుతోంది." అరవింద్ అయ్యర్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్, మాట్లాడుతూ "ఈ కొత్త 'నీయత్ (మంచి ఉద్దేశం)' అధ్యాయం ద్వారా, మా బ్రాంచ్‌లలో ప్రతిరోజూ చూసే నిజ జీవిత కథలను ముందుకు తీసుకువస్తున్నాం. కుటుంబాలు, చిన్న వ్యాపారులు ం వీరంతా తమ జీవితాల్లో ముందుకు సాగాలనే గొప్ప ఆశయాలతో మమ్మల్ని సంప్రదిస్తుంటారు. వారి నిజాయితీ, ఆశలు, ఆత్మవిశ్వాసాన్ని ఈ కథలు ప్రతిబింబిస్తాయి. కస్టమర్లతో దాపరికం లేని సంభాషణ, వారి అవసరాల



గురించిన అవగాహన, వారికి ముందడుగు వేయడంలో సహాయపడే పరిష్కారాలు అందించడం - మా దృష్టిలో ఇది అత్యంత ముఖ్యమైనది." పీరమల్ ఫైనాన్స్ ఇటీవలే 2025 నవంబర్ 7న ఎన్ఎస్ఇ, బీఎస్ఈలపై లిస్టింగ్ అయింది. దేశవ్యాప్తంగా 13,000 పిన్‌కోడ్‌లలో 517 బ్రాంచ్‌ల ద్వారా 428 నగరాల్లో 5.2 మిలియన్ కస్టమర్లకు సేవలు అందిస్తోంది. 2021 ఆర్థిక సంవత్సరంలో రూ. 49,000 కోట్లుగా ఉన్న కన్సాలిడేటెడ్ ఏయుఎం, 2026 ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికం నాటికి రూ. 91,477 కోట్లకు పెరిగి దాదాపు రెట్టింపు అయింది. మొత్తం బిజినెస్ పోర్ట్‌ఫోలియోలో రిటైల్ వాటా 82 శాతం కంటే ఎక్కువగా ఉంది. అండర్‌రైటింగ్, కలెక్షన్స్, కస్టమర్ అనుభవం వంటి విభాగాల్లో బలాన్ని పెంచేందుకు కంపెనీ 45కి పైగా ఏఐ (కృత్రిమ మేధ)మోడళ్లను ఉపయోగిస్తోంది. అధికారిక క్రెడిట్ హిస్టరీ లేని కస్టమర్లకూ రుణాలు అందించేందుకు ఈ టెక్నాలజీ దోహదపడుతోంది.



## శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.6 లక్షలు

**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు మండలం ఉద్రపూడి – పోలవరం అడ్డ రోడ్డు వద్ద వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం హుండీల ద్వారా 94 రోజులు గాను 6,01,388 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి పివిఎన్వి ప్రసాదరావు తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ గుడివాడ డివిజన్ తనిఖీ అధికారి వి.సుధాకర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ తాడిశెట్టి వెంకటేశ్వరావు, ధర్మకర్తలు చిల్లర వీర సాంబశివరావు, ఈడే ఘంటేశ్వరావు, వడ్లాది శివరామకృష్ణ, అగ్నిహోత్రం రామాచార్యులు, మట్టా నీరజ, నల్లారి నాంచారమ్మ, కళ్ళేపల్లి అంకమ్మ, యార్లగడ్డ రమేష్ బాబు, దేవరపల్లి పద్మ తదితరులు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మొంతా సమయంలో సహకరించిన శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**కోడూరు మేజర్ న్యూస్ :** మండలంలో మొంతా తుఫాను బీభత్సంలో పోలీస్ డిపార్ట్మెంట్‌కి సహరిస్తూ, చక్కటి అనుబంధము కలిగి ప్రభుత్వ అధికారులకు తుఫాన్లో గడిచిన నాలుగు రోజులు ఎప్పుడుకప్పుడు స్వచ్ఛందంగా పనిచేసి దాదాపు 380 కుటుంబాలను ఎస్టీ యానాదుల్ని గ్యాదర్ చేసి పునరావస్తు కేంద్రాల్లోకి తరలించి పనిలో ముఖ్యపాత్ర పోషించిన యానాది మహానాడు జిల్లా అధ్యక్షులు దివి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మంగళగిరి శ్రీనివాసరావు కి కోడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్కే కే చాణిక్య రైటర్ హెడ్ కానిస్టేబుళ్లు డిపార్ట్మెంట్ కలిసి శ్రీనివాసరావు కి శాలువా కప్పి సన్మానించారు. అందులో భాగంగా మంగళగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ డిపార్ట్మెంట్ కి అధికారులకు ఎప్పుడూ కూడా ప్రభుత్వ అధికారులతో కలిసి పని చేస్తామని సహకారంగా ఉంటామని చెప్పారు పిలిచి సత్కరించిన ఎస్సై కే చాణిక్యకి హృదయపూర్వకంగా ధన్యవాదాలు అలాగే కోడూర్ పోలీస్ స్టేషన్ రైటర్‌కి మరి హెడ్ కానిస్టేబుల్‌కు హోంగార్డులుసుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కూచిపూడిని సందర్శించిన హై స్కూల్ విద్యార్థినులు



**మొవ్వ మేజర్ న్యూస్ :** సాంప్రదాయ, ఆధ్యాత్మిక కేంద్రాల పరిశీలనలో భాగంగా శనివారం ఏలూరు జిల్లా నూజివీడుజిల్లాపరిషత్ బాలికల పాఠ శాల ప్లస్ (కళాశాల) విద్యార్థినిలు కూచిపూడి లోని శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠాన్ని సందర్శించి నాటి నేటి నిష్ణాతులైన కళాకారుల చిత్రప టాలను తిలకించి వారి జీవిత విశేషాలను వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ ద్వారా తెలుసుకున్నారు. ఆయనకు అసిస్టెంట్ ప్రొఫెసర్ డ్రాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు ఫణి కుమార్ సహకరించారు. అనంతరం విద్యార్థినుల నాట్యాన్ని తిలకించి తమ ఆనందం వ్యక్తపరిచారు. విహారయాత్రలోభాగంగా 150 మంది విద్యార్థి నులు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ప్రిన్సిపాల్ ఎస్. అనురాధ తోపాటుఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కూచిపూడిలోని శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయము, క్షేత్రయ్య ఆరాధ్య దైవమైన మొవ్వ శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం, ఘంటసాల బౌద్ధ మ్యూజియం, శ్రీకాకుళం శ్రీకాకుళేశ్వరస్వామి దేవాలయాన్ని, నిమ్మకూరులోనిబెల్ కంపెనీ సందర్శించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. విశ్రాంత ఉపాధ్యా యులు పాగోలు రమేష్ బాబు, శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరి షత్ ఓరియం టల్ హై స్కూల్ సంస్కృతం ఉపా ధ్యాయులు కే. శ్రీనివాసరావు తమ సహకారాన్ని అందించారు.



# ప్రజాస్వామ్యాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీయే...

### ఎంపీ నీరజ్ డాంగి (రాజస్థాన్)



**కొండపల్లి మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ బిజెపి కేంద్ర ప్రభుత్వ కబంధ హస్తాల నుండి ఈ దేశాన్ని, ప్రజాస్వామ్యన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీ యేనని ఎఐసిసి పరిశీలకులు,రాజ్యసభ ఎంపి నీరజ్ డాంగి అన్నారు. ఎంపి నీరజ్ డాంగి మాట్లాడుతూ దేశ సమగ్రతను, ప్రజాస్వామ్య వ్యవస్థను బిజెపి కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. శనివారం కొండపల్లిలో ఈ కార్యక్రమము ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ ఆధ్వర్యంలో సంఘటన శ్రీజాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారుఏఐసిసి ఆదేశానుసారం ఎన్టీటఆర్ జిల్లాలో జరుగు సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో భాగంగారాజస్థాన్‌కు చెందిన రాజ్యసభ సభ్యులు నీరజ్ డాంగి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అలాగే పీసీసీ పరిశీలకులుగా కొరివి వినయకుమార్,ఘంటా అంజి బాబు & జేష్ఠ సతీష్ బాబు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా లో జరుగు సంస్థాగత నిర్మాణ కార్యక్రమం కార్యక్రమము నకు ఏఐసీసీ కాం గ్రెస్ పరిశీలకులుగా నన్ను నియమించింది అని పరిచయము చేసుకున్నారు. దేశంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడి, అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేసారు. కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పార్టీని బలోపేతం చేసేందుకు అధిష్టానం నిర్ణయించిందన్నారు.కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు డిసిసి అధ్యక్షుల ఎన్నికలు జరుగుతాయని,ఇందుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు.

డిసిసి అధ్యక్షుల ఎన్నికల ద్వారా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ఆలిండియ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంద న్నారు. పార్టీ కోసం ప చేసేవారికి ప్రాధన్యత ఇస్తాన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలవలన ప్రజలకు వివరిస్తూ చైతన్యం నింపాలని పిలుపు నిచ్చారు కార్యర్తల్లో నాయకత్వ, పోరాట స్ఫూర్తిని పెంపొందించడమే ప్రధనాలక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరి తో మాట్లాడి వారి అభిప్రాయాలు తీసుకోవటం జరిగింది. పీసీసీ పరిశీలికులు కొరివి వినయకుమార్,ఘంటా అంజిబాబు & జేష్ఠ సతీష్ బాబు వారు కూడా ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడారు.జిల్లా యూత్ కాంగ్రెస్స్ అధ్యక్షులు పీటర్ జోసెఫ్,జిల్లా ఎస్టిసెల్ ఛైర్మెన్ బి గోపాల కృష్ణ, చిలుకూరు సర్పంచ్ సురేష్, పిట్టల నాగేశ్వరావు, దోసపాటి గిరికుమార్, శీలం రామకృష్ణ, అన్నవరపు దుర్గారావు, మసనము సుధాకర్, అక్కల ప్రసాద్, రాగాల రాము, దోప్పల శ్రీనివాసరావు, గొడవర్తి వెంకటరశ్వరరావు, మంద వజ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా ఫుట్బాల్ ఆటలు పోటీలు



**మైలవరం, మేజర్ న్యూస్:** స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫుట్బాల్ ఆటల పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి డిఎ ఫుట్బాల్ పోటీలు 24వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి మ్యాచ్ పెన్నా, విశాఖ ఎఫ్ సి తలపడగా డ్రాగ నిలిచాయి. రెండో మ్యాచ్లో తుంగభద్ర,వంశధార తలపడగా తుంగభద్ర టీం గెలుపు పొందింది. మూడవ మ్యాచ్ కొల్లేరు, కోరమండల్ తలపడగా కొల్లేరు 2.0 గోల్స్ తో గెలుపొందింది. నాలుగో మ్యాచ్ నల్లమల, గోదావరి టీంలు తలపడగా 1.0 గోల్స్ తో గోదావరి గెలుపొందింది.

**నేడు ఫైనల్ ఆటల పోటీలు...**

ఫుట్బాల్ ఆటల పోటీలు ఆదివారంతో ముగియనున్నాయి. ఫైనల్ ఫుట్బాల్ ఆటలు పోటీలు రసవత్తరంగా కొనసాగుతాయి. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై శేషగిరిరావు, మ్యాచ్ చైర్మన్ బి చక్రవర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక నితీష్, లైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ ఎం కిషోర్ కుమార్, కే ఎం యుగంధర్, డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి, ఎస్ వి ఎస్ నివృత రావు, పాల్గొన్నారు.

# సున్ని ముస్లింల దర్గాలు అంటే ఇంత నిర్లక్ష్యమా?



### ఏదైనా సంఘటన జరిగితే తప్పా ప్రభుత్వం స్పందించదా?

### అధికారులకు మైనార్టీలంటే చులకనా?

**కొండపల్లి, మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలో ప్రతిష్టాత్మకంగా జరిగే హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా 429 వ ఉరుసు మహోత్సవానికి డిసెంబర్ నెల 29, 30,31 తేదీలలో లక్షలాదిగా వచ్చే ప్రజలకు ఏర్పాట్లు చేయాల్సిన కనీస బాధ్యత అధికారులకు లేదా?ఎన్ టి టి పి ఎస్. విజయవాడ ధర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి మా మసీదులు, స్మశానాలు, దర్గా భూములు అన్ని కావాలి కానీ కొన్ని రోజుల్లో ఉరుసు మహోత్సవం పెట్టుకొని కాలినడక దారి మాత్రం బాగు చెయ్యరాగతంలో కేవలం ఉరుసు సమయంలో ఇచ్చే దారిని కూడా జెసిపి తో గుంటలు చేయటం ఎంతవరకు సబబుదర్గాకు వెళ్లే ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా ఉంది, పైపులు లీకేజీ తో సుమారు ఆరు నెలల నుండి నీరు రోడ్డుపై నిలబడి బురదగా మారిందిదర్గా పరిసర ప్రాంతాలలో పారిశుధ్యం అత్యంత అద్వాన్నంగా, పిచ్చి మొక్కలు ముళ్ళ కంపులతో నిండిపోయింది. కనీసం మౌలిక సదుపాయాలు లేవుగత సంవత్సరం ఉరుసు కు కనీస ఏర్పాట్లు చేయకుండ, మా దగ్గర బడ్జెట్ లేదు అని సాకులు చూపించి, కమిటీ డబ్బులతోనే 50 ట్రాక్టర్ల డస్ట్ రాత్రికి రాత్రి రోడ్డు వేయటం జరిగింది....దానిని ఇప్పుడు పది అడుగుల లోతు గుంటలు తీసి ధ్వంసం చేశారువిజనరీ ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మీకు ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి విజనరీ ఉంటే సరిపోదు... రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న అన్ని మతాల కులాల వారు సుఖ సంతోషాలతో ఉండాలన్న కింద స్థాయి వారికి కూడా విజనరీ ఉండాలిసున్ని ముస్లింలకు సంబంధించిన దర్గాలు, పీర్ల పంజాలను గత ప్రభుత్వం నిర్లక్ష్యంచేసింది.చంద్రబాబు బాబు పై నమ్మకం పెట్టుకున్న సున్ని ముస్లిములు ఈ ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు.కానీ అవే తప్పులు ఇప్పుడు కూడా పునరావృతం అవుతున్నాయి. సున్ని ముస్లింలకు సంబంధించిన దర్గాలు,ప్రార్థన, స్థలాలపై చిన్న చూపు నిర్లక్ష్యం అత్యంత బాధాకరం.హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా 429 వ ఉరుసు మహోత్సవం డిసెంబర్ 29. 30. 31 తేదీలలో జరిగే కార్యక్రమానికి కులమతాలకు అతీతంగా వచ్చే లక్షలాది భక్తులకు అన్ని విధాల ఏర్పాట్లు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అహలే సున్నత్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబా తెలిపారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం





**పామర్రు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రు టౌన్ లో శనివారం "అన్నదాతకు అండగా – రైతన్న మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురు మూర్తి, తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు, మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ లు జన్ను శోభన్ బాబు, దోనేపూడి శివరామయ్య, పామర్రు మండల పార్టీ అధ్యక్షులు కుదర వల్లి ప్రవీణ్ చంద్ర తదితరులతో పాటు కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ తమకూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతుల కోసం వివిధ రకాల పథకాలను ప్రవేశపెట్టి వాటిని సమర్థవంతంగా అమలు చేస్తున్న ఘనత తమ ప్రభుత్వందేనని అన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సదస్సులో ఫుడ్ ప్రాసెసింగ్ కు సంబంధించి 38 సంస్థలు 13 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం హర్షణీయమని పేర్కొన్నారు. ఇది చంద్రబాబు ముందుచూపుకు ఎంతో నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న కాలంలో రైతే రాజుగా వెలుగొందేలా తమ ప్రభుత్వం వివిధ ప్రణాళికలను రూపొందించి వాటి అమలు దిశగా కృషి చేస్తోందని ఈ సందర్భంగా నారాయణరావు పేర్కొన్నారు.

# మాక్ అసెంబ్లీ నిర్వహణ గొప్ప నిర్ణయం




**చల్లపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మాక్ అసెంబ్లీ గొప్ప నిర్ణయం అని సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. శనివారం చల్లపల్లి గ్రామపంచాయతీలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం నుంచి స్టూడెంట్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన చల్లపల్లి గురుకుల పాఠశాల టెన్త్ విద్యార్థిని దీకుళ్ళ పల్లవిని పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ కృష్ణకుమారి, పంచాయతీ ఈవో పివి మాధవేంద్రరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చట్టాలు చేసే విధానం పట్ల అసెంబ్లీలో నైతిక విలువల పట్ల అవగాహన కలిగించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ అసెంబ్లీ కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని సర్పంచ్ కృష్ణకుమారి అన్నారు. మాక్ అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, మంత్రుల స్థాయిలో చర్చించి ప్రతిభ చూపిన బాల బాలికలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ సూర్యప్రసాద్, ఉపాధ్యాయులు రాణి, సునీత, గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతన్న మీ కోసం కార్యక్రమంలో దొండపాటి విజయ్ కుమార్



**మైలవరం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని మైలవరం మండలం కీర్తిరాయునిగూడెం గ్రామంలో గౌరవ మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనలతో రైతన్న. మీ కోసం కార్యక్రమంలో ఏపీ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సరే రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం రెండో విడత పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ నిధులను రైతన్నల ఖాతాలో జమ చేయడం జరిగిందని, వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు పంచ సూత్రాలను ప్రవేశ పెట్టడం జరిగింది, ఈ పంచ సూత్రాలపై అధికారులు రైతులకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. సాంకేతికంగా వ్యవసాయం చేసేలా రైతులను చైతన్యపరచాలని అధికారులను ఆదేశించారు. దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి ఒక్క గింజ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులకు 24గంటల్లో వారి ఖాతాల్లో డబ్బు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రోన్ ద్వారా ఎరువులు, పిచికారి చేసేలా రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందుల నాగేశ్వరరావు, గ్రామ రైతు అధ్యక్షుడు బట్టా సాంబశివరావు, గ్రామ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొణతం లక్ష్మణరావు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ పార్టీ నాయకులు, రైతులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కే. శే. గుమ్మడి సీతామహలక్ష్మీ మరణం తీరనిలోటు

**ఘంటశాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొడాలి గ్రామంలోని గుమ్మడి శ్రీనివాసరరావు (బిల్డర్– హైదరాబాద్) "మాతృమూర్తి కీ.శే. గుమ్మడి సీతామహలక్ష్మీ (81 సం) మరణం పూడ్చ లేనిది అని ఏ.ఐ.సి.సి. సెక్రటరీ, కమ్మ గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జెట్టి కుసుమకుమార్ ఆవేదన చెందారు. శనివారం ఆయన కొడాలి గుమ్మడి శ్రీనివాసరరావు (బిల్డర్) స్వగృహంకు ఆయన విచ్చేసి గుమ్మడి సీతామహలక్ష్మీకి చిత్రపటానికి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, జడ్.పి.టి.సి. తుమ్మల మురళీకృష్ణ, మాజీ పి.ఏ.సి.యస్ అధ్యక్షులు తాతినేని వెంకటకృష్ణారావు, తె.దే.పా సీనియర్ నాయకులు దిరిశం వెంకట్రావ్ తో కలిసి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీతామహలక్ష్మీ మరణం తీరని లోటని, ఆ లోటు ఎవ్వరూ పూడ్చలేనిదన్నారు. సీతామహలక్ష్మీ అందరితోనూ, కలివిడి, అప్యాయత, గ్రామస్థులతో ఎంతో అభిమానంగా ఉండేదనీ, ఆమె మరణం శ్రీనివాసరావు (బిల్డర్ –హైదరాబాద్)కు, గ్రామస్తులకు తీరని లోటనీ ఆవేదన చెందారు. ఆయనతో పాటు కమ్మ గ్లోబల్ ఫౌండేషన్ మెంబర్స్ మంచికలపూడి భానుప్రకాష్, బత్తెన శ్రీనివాసరావు,



ఈడ్పుగంటి సుబ్బారావు, జంగా శ్రీనివాసరావు లతో పాటు శ్రీకాకుళం డి.సి. చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, మాజీ డి సి చైర్మన్ శివరామ ప్రసాద్, కంఠమనేని చిన్నా, కొడాలి మాజీ సర్పంచ్ గుమ్మడి విజయకుమార్, తె.దె.పా. నాయకులు," గ్రామప్రముఖులు, గ్రామస్తులు పాల్గొని సీతామహలక్ష్మీ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళు లు అర్పించారు.

## తారకరామ ఎత్తిపోతల పథకాన్ని ఐడీసీకి అప్పగించాలి

### ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకు విజ్ఞప్తి చేసిన ఆయకట్టు రైతులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మెట్ట ప్రాంతానికి సాగునీటిని అందించే తారకరామా ఎత్తిపోతల పథకాన్ని ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్కు (ఐడీసీ) అప్పగించాలని ఆయకట్టు రైతులు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకు విజ్ఞప్తి చేశారు. జి.కొండూరులో ప్రజాదర్బారులో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదును కలసిన కవులూరు, పినపాక గ్రామాల పరిధిలోని తారకరామ లిఫ్ట్ ఇరిగేషన్ ఆయకట్టు గ్రామాల రైతులు ప్రత్యేకంగా ఈ మేరకు అర్జీని సమర్పించారు. రైతులందరి బహిరంగ ప్రయోజనాల నిమిత్తం ఈ పథకాన్ని ఐడీసీలో విలీనం చేసి తమ గ్రామాలకు మేలు చేయాలని కోరారు. పథకం నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేందుకు ఐడీసీ పరిధిలో దీన్ని చేర్చాలని కోరారు. రైతుల అభ్యర్ధన మేరకు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగుచర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికకు ఆర్థిక సాయం



**మొవ్వ మేజర్ న్యూస్:** మండలపరిధిలోని పెద పూడి దళితవాడకుచెందిన చిగురుపల్లి బాల సుబ్రమణ్యం (రాడ్ బెండర్) కుమార్తె అనారోగ్య కారణంతో బాధపడుతుండగా సమాచారం తెలుసుకున్న శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా వారికి పి4పథకం ద్వారా మూడువేలరూపాయలఆర్థికసహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణాతరంగ్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఉపకులపతి ఆచార్య కె రాంజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాతరంగ్ 2025 పోస్టర్ ను కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఆవిష్కరించారు. శనివారం ఉపకులపతి ఛాంబర్లో జరిగిన కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు పోటీల వివరాలు తెలియచేసే షెడ్యూల్ తో పోస్టర్ రూపొందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాతరంగ్ 2025 కన్వీనర్ ఆచార్య దిలీప్, కోశాధికారి డా. నవీన లావణ్య లత, కో కన్వీనర్ డా. సుశీల, ఆహ్వాన కమిటీ సభ్యులు డా. సుజాత, డా. అనిల్, పిఆర్ఓ మత్తే నాగరాజ్ లు పాల్గొన్నారు.

## బూత్ బలోపేత ప్రచారంలో ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని



**నందిగామ మేజర్ న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం బూత్ బలోపేత ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం అడవి రావులపాడు గ్రామ పరిధిలోని బూత్ నంబర్ 67లో జరిగిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని అబ్జర్వర్ గా పాల్గొన్నారు, ఈ సమావేశంలో 67 వ బూత్లో గత ఎన్నికల్లో తక్కువ మెజారిటీ రావడం పై విశ్లేషణ చేసి బూత్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు పాల్గొని,తదనంతరం 67 బూత్ లో సమస్యల గురించి తెలుసుకొని, సంక్షేమ పథకాల గురించి వివరించారు.

## జోసెఫ్ పవన్ భౌతిక ఖాయానికి ప్రముఖుల నివాళి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మల్లయ్య స్వీట్స్ అధినేత కుమారుడు జోసెఫ్ పవన్ భౌతిక ఖాయాన్ని దర్శించి నివాళులు అర్పించిన ప్రజా ప్రతినిధులు నగరపుర ప్రముఖులు వివిధ హోదాల్లో ఉన్న రాజకీయ నాయకులు అభిమానులు అనంతరం ఈడేపల్లి శక్తి గుడి సెంటర్ నుండి బైపాస్ రోడ్డు స్మశాన వాటిక వరకు అంతిమయాత్రలో వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు మల్లయ్య స్వీట్స్ సిబ్బంది వేలాది మంది పాల్గొని కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు.

## సైకిల్ పై సర్వసభ్య సమావేశానికి కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి సైకిల్ పై వచ్చిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శబ్ద కాలుష్యం,వాయు కాలుష్యం నివారణలో భాగంగా ప్రతి శనివారం ఉద్యోగులందరూ నడక లేదా సైకిల్ పై రావాలని పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ శనివారం జిల్లా పరిషత్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి సైకిల్ పై వచ్చిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన వర్ల, కొనకళ్ళ



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని రాపర్ల గ్రామానికి చెందిన కాకర్ల వెంకటేశ్వరమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం 93,926 రూపాయల చెక్కును నియోజక వర్గ పి-4 కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావు చేతుల మీదుగా లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, రాష్ట్ర గృహ నిర్మాణం కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, పామర్రు మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు జన్ను శోభన్ బాబు, దోనేపూడి శివరామయ్య, తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ నేత గోపాలరావు భౌతికకాయానికి నివాళి



**ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ :** వెస్ట్ ఇబ్రహీంపట్నంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు ఆవుల గోపాలరావు అకాల మరణం విచారకరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య శనివారం వారి స్వగృహంలో గోపాల్ రావు భౌతికకాయానికి స్థానిక నేతలతో కలసి పసుపుకండువా కప్పి నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టి బాబు, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారుల కంటి పరీక్షా శిబిరం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వివి పిఎస్.ఆంజనేయులు అంధత్వ నివారణ సంకల్ప యజ్ఞంలో భాగంగా చల్లపల్లి లయన్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక విజయా అకాడమీలో విద్యార్థినీ, విద్యార్థులకు శనివారం ఉచిత నేత్ర పరీక్షా శిబిరం నిర్వహించారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రభుత్వ ప్రవేటు విద్యాసంస్థల్లో చదువుకునే లక్షమంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా చైల్డ్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు లయన్స క్లబ్ విజన్కేర్ డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ యర్రంశెట్టి శ్రీనివాస్ తెలిపారు. విజయా అకాడమీలో ఆరవ తరగతి నుంచీ పదవ తరగతి చదివే 650 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి 50 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి లయన్స్ క్లబ్ కార్యదర్శి వరదా హరిగోపాల్, కోశాధికారి నర్రా సాయిబాబు, దుబ్బుల సాంబశివరావు, శంకరరావు, కస్తూరి ప్రసాద్, రాయపాటి రాధాకృష్ణ, ఎం. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు తదితరులు పాల్గొన్నారు.

# భారత క్రికెట్ అధికారిక కలర్ పార్ట్‌నర్‌గా ఏషియన్ పెయింట్స్







**విజయవాడ, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా క్రికెట్ జోష్ శిఖరాలను తాకుతున్న వేళ ఏషియన్ పెయింట్స్, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారత క్రికెట్‌కు అధికారిక కలర్ పార్ట్‌నర్గా ఏషియన్ పెయింట్స్ ఎంపికైంది. మూడేళ్ల ఈ భాగస్వామ్యంలో భాగంగా భారత్‌లో జరిగే పురుషుల, మహిళల, దేశీయ క్రికెట్ సిరీస్‌లన్ని కలిపి 110 పైగా మ్యాచ్‌లను కవర్ చేయనుంది. క్రికెట్ అన్న పదంలో 1.4 బిలియన్ భారతీయ హృదయాలను ఏకం చేసే సత్తా ఉంది. ఈ భాగస్వామ్యంతో ఏషియన్ పెయింట్స్ తన క్రికెట్ యాత్రను మరింత బలపరుస్తోంది. దశాబ్దాలుగా భారతీయ ఇళ్లలో రంగులు, సృజనాత్మకత, భావోద్వేగాలను ప్రతిష్టాత్మక వేడుకగా మార్చిన ఏషియన్ పెయింట్స్ తన రంగుల ప్రస్థానాన్ని దేశపు అత్యంత పెద్ద అభిరుచి అయిన క్రికెట్‌కు విస్తరించింది. ఈ భాగస్వామ్యం భారతీయ క్రికెట్ అభిమానులను ఏకతాటి పైకి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుంది. కోటికోట్ల హృదయాలను ఏకం చేసే ఈ రంగుల ఉత్సవాన్ని ప్రతిబింబించే శక్తివంతమైన భాగస్వామ్యాన్ని ఇది మరింత ప్రాణం పోస్తుంది. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ సింగిల్ మాట్లాడుతూ క్రికెట్ ఒక బిలియన్ హృదయాలను ఏకం చేస్తుందన్నారు. ఆ స్ఫూర్తిని సజీవంగా ఉంచే బీసీసీఐతో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బీసీసీఐతో మా భాగస్వామ్యం ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తోందన్నారు. భారత్ అత్యంత ప్రేమించే ఆట అయిన క్రికెట్ హృదయంలోకి రంగుల ప్రపంచాన్ని తీసుకురావడానికి, అధికారిక కలర్ పార్ట్‌నర్‌గా అభిమానులు, వినియోగదారులతో మరింత అర్థవంతమైన అనుబంధాలను సృష్టించడానికి ఎదురు చూస్తున్నామని తెలిపారు. క్రికెట్ శక్తి, ఉత్సాహాన్ని వేడుకగా మారుస్తూ ఆటలోని ప్రతి క్షణానికి మరింత ప్రకాశం, ఆనందం జోడించాలనుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా బీసీసీఐ ప్రతినిధి దేవజిత్ సైకియా మాట్లాడుతూ భారత క్రికెట్‌కు అధికారిక కలర్ పార్ట్‌నర్‌గా ఏషియన్ పెయింట్స్‌ను ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల జీవితాలకు రంగులు, భావోద్వేగాలు జోడించే ఏషియన్ పెయింట్స్ వారసత్వం, భారత క్రికెట్ ఆత్మను అద్భుతంగా ప్రతిబింబిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా అభిమానులకు గుర్తుండిపోయే అనుభవాలను కలిసి సృష్టించడానికి ఎదురు చూస్తున్నామన్నారు. ఏషియన్ పెయింట్స్ ఈ భాగస్వామ్యం గ్రౌండ్‌లో, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో అనేక ఆసక్తికర కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మరింత చైతన్యం రేపనుంది. స్టేడియం అనుభవాల నుంచి అభిమానుల కోసం ప్రత్యేకంగా రూపుదిద్దిన ఎంగేజ్‌మెంట్ క్యాంపెయిన్‌ల వరకు భారత క్రికెట్ ఉత్సాహాన్ని మరింత వేడుకగా మార్చేలా రూపొందించబడింది. మొదటిసారిగా 'ఏషియన్ పెయింట్స్ కలర్ క్యామ్' పేరుతో ఒక ప్రత్యేక ఫ్యాన్‌క్యామ్‌ను ప్రవేశపెడుతుంది. ఇది అత్యంత రంగుల అభిమానులను ప్రత్యేకంగా సెలబ్రేట్ చేస్తుంది. ఈ వినూత్న ఫ్యాన్‌క్యామ్ భారీ స్థాయిలో అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచనుంది. అంటే నిజంగా 'కలర్ టు క్రికెట్'ను ఒక్కో రంగు ద్వారా జోడించనుంది. అదనంగా, 'కలర్ కౌంట్‌డౌన్'ను కూడా అందించనుంది. ఇందులో అభిమానుల ఇళ్లలోకి చేరే కలర్, హోం డెకర్ ట్రెండ్స్‌ను వీక్షకులకు పరిచయం చేయనున్నారు. మీడియా, డీలర్, వినియోగదారుల టచ్‌పాయింట్స్ అంతటా ఈ భాగస్వామ్యాన్ని విస్తృతంగా సమీకరించనుంది ఏషియన్ పెయింట్స్. దీని ద్వారా క్రికెట్ భారతీయుల కోటానుకోట్ల మనసుల్లో బ్రాండ్‌కు కొత్త, ఉత్సాహభరిత, రంగులతో నిండిన భావోద్వేగ అనుబంధాన్ని బలపరుస్తూ ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుంది. ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశంలో రంగుల నాయకత్వం, డిజైన్ ఆవిష్కరణకు ప్రతీకగా నిలుస్తోంది ఏషియన్ పెయింట్స్. ఈ భాగస్వామ్యం ద్వారా మైదానంలో వెలుపల ఒక బిలియన్ భారతీయులతో బ్రాండ్ తన భావోద్వేగ అనుబంధాన్ని మరింత బలపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆసక్తి, సృజనాత్మకత, ఐక్యత అనే రంగులను సంబరంగా మార్చుకుంటూ ఈ భాగస్వామ్యం భారత్‌ను రంగుల ఉత్సాహంతో మరింతగా ఏకం చేయనుంది. ఏషియన్ పెయింట్స్‌లో మా నమ్మకం ఇళ్లు కేవలం స్థలాలు కాదు, 1.4 బిలియన్ కలలు ఒకటిగా హర్షధ్వనులు చేసే ప్రదేశాలు. అందరిలో ప్రతిఫలించే ఆ సమిష్టి జ్వాలలో రంగుల నిజమైన లక్ష్యం కనెక్షన్. ఈ భాగస్వామ్యాన్ని భారత క్రికెట్ చరిత్రలో అత్యంత 'కలర్‌ఫుల్' అనుభవంగా మార్చే అనేక ఆసక్తికరమైన ఇంటిగ్రేషన్లు కూడా సిద్ధంగా ఉన్నాయి.

# గన్నవరంలో డిడియు-జీకేవై శిక్షణార్థులకు మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్

**గన్నవరం, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల డిడియు-జీకేవై శిక్షణార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర సీడ్ ఎ పి, కంచర్ల ఫౌండేషన్ సంయుక్తంగా శనివారం గన్నవరం మండలం సూరంపల్లిలోని పాలడుగు పార్వతీదేవి ఇంజినీరింగ్ కళాశాలలో మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యర్లగడ్డ వెంకటరావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ హరిహరనాథ్, జేడిఎం సుమలత ప్రారంభించారు. డ్రైవ్‌లో దేశవ్యాప్తంగా పనిచేస్తున్న 10 ప్రముఖ కంపెనీలు పాల్గొనగా, మూడు జిల్లాల నుంచి వచ్చిన 300 మందికి పైగా అభ్యర్థులు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచి కొనసాగిన రిక్రూట్‌మెంట్ ప్రక్రియ అనంతరం సాయంత్రం ఎంపికైన అభ్యర్థులకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఆఫర్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యర్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం యువత ఉపాధి విస్తరణకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సమర్థవంతమైన ప్రణాళికల వల్ల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు అవుతున్నాయి. స్కిల్ ట్రైనింగ్ నుంచి ప్లేస్‌మెంట్ వరకు ప్రతి దశను ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది. గ్రామీణ యువతను పరిశ్రమలతో నేరుగా కలిపే కార్యక్రమాల్లో సీడ్ ఎ పి కీలక పాత్ర పోషిస్తోంది. ఈ మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ ప్రభుత్వం యువత భవిష్యత్‌పై చూపుతున్న నిబద్ధతకు నిదర్శనం" అని అన్నారు. మెగా డ్రైవ్‌ను అత్యంత ప్రణాళికాబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించామని సీడ్ ఎ పి, కంచర్ల ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. కంపెనీల స్పందన,జ విద్యార్థుల ఉత్సాహం, నిర్వాహకుల సమన్వయం డ్రైవ్ విజయానికి కీలకమైందని వారు పేర్కొన్నారు. ఈ మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాల దిశగా నూతన మార్గాలను సృష్టించిందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే యార్లగడ్డ



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** ప్రజలకు చేరువగా సుపరిపాలన లక్ష్యంగా ప్రజా సమస్యల ఫిర్యాదు వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. బాపులపాడు మండలం కాకులపాడులో ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు శాసనసభ్యులు యార్లగడ్డ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వందలాది అర్జీలు వచ్చాయి.వీటిని నిర్దేశ గడువు లోగా త్వరితగతిన పరిష్కరించాల ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో మండల స్థాయిలోనూ, నియోజకవర్గ స్థాయిలోనూ పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నామని చెప్పారు.అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా కాకులపాడు గ్రామంలో అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. అర్జీలు సమర్పించిన వారికి సంతృప్తికర పరిష్కారం చూపాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు డయాల రాజేశ్వరరావు,జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నర్సయ్య, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి, ఏ ఎం సి వైస్ చైర్మన్ వేంకటేశ్వరరావు, మున్నంగి శేషగిరి రావు, గార్లపాటి రాజేశ్వరరావు, కొమ్మారెడ్డి రాజేష్,అన్నే చైతన్య,చలసాని శ్రీనివాసరావు,ఆళ్ళ గోపాలకృష్ణ,గుండపనేని ఉమా వరప్రసాద్.వేగిరెడ్డి పాపారావు,అట్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కాగా ముందుగా కాకులపాడు సత్యన్నారాయణ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులకు 25 లక్షల రూపాయలు బోనస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు యాజ్ఞవరపు శ్రీనివాసరావు, సి ఈ ఓ వీరపనేని రాజా, దంటగుంట సర్పంచ్ యజ్ఞవరపు రంగారావు, ప్రత్తిపాటి ప్రమీల రాణి, ఎం డి ఓ కే.జోగేశ్వర రావు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కుల సాదనే ఏపి ఎన్‌జిజిఓ ప్రధాన లక్ష్యం





**జగ్గయ్యపేట, నవంబర్ 29, మేజర్ న్యూస్ :** ఉద్యోగుల హక్కుల సాదనే ఏపి ఎన్‌జిజివో సంఘం ప్రధాన లక్ష్యమని, ఉద్యోగ డిమాండ్ల పరిష్కారంలో రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.సత్యనారాయణ రెడ్డి పి.రమేష్ తెలిపారు. జగ్గయపేట ఎన్జీఓ హోమ్‌లో ఏపిఎన్‌జిజివో అసోసియేషన్ జగ్గయ్యపేట యూనిట్ నూతన కార్య వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన జిల్లా అధ్యక్షులు డి.సత్యనారా యణ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ ప్రభు త్వంతో జరిపిన చర్చలు ఫలితంగా గత ఆరు సంవత్సరాల్లో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నేతలను పిలిపించి సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చి ఒక విడత కరువు భత్యం మంజూరు చేయడం జరిగిందని, దీనితో పాటు 60 రోజుల్లో హెల్త్ కార్డు సేవలను ఉద్యో గులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా హెల్త్ కార్డులను ఇన్సూరెన్స్ పరిధిలోకి తీసుకురావడానికి సాధ్య సా ధ్యాలను పరిశీలిస్తామని ప్రకటించడం హెల్త్ కార్డుల అమలుపై ఉన్న సమ స్యలు పరిష్కారానికి దోహదపడుతాయని అన్నారు. డిఏ మంజూరుకు సంబం ధించిన జీవో విడుదలలో ఏర్పడిన ఇబ్బందులు, గందరగోళాన్ని ఉద్యోగుల మనోభావాలను ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి 24 గంట లలో జివోను సవరించిన ఘనత ఎన్జీఓ సంఘానిదే అని అన్నారు.

సవరించిన ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగులు, సిపిఎస్ ఉద్యోగులు, పెన్షనర్లకు ఒకే షెడ్యూ లులో మూడు విడతలుగా డీఎ బకాయిలు విడుదల చేయటం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు స్వాంతన కలిగించిన్నట్లైయిందన్నారు. 2018 జూల్కైలో మూడు డిఏ అరియర్స్ బిల్లు, 2019 జనవరిలో మూడు డిఏ అరియర్స్ బిల్లులు ట్రెజరీకి సమర్పించిన ఇంతవరకు చెల్లింపులు లేవని 2019 జూలైలో డిఏ అరియర్స్ బిల్లులు సమర్పించే అవకాశం ఇవ్వలేద న్నారు. 2020 నుండి 2023 వరకు డిఏ అరియర్స్ బిల్లులు అనగా 11 డిఏ అరియర్స్ బిల్లులు పెండిరగ్‌లో పెట్టి అప్పటి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దయనీయ పరిస్థితి కల్పించిందన్నారు. ఏపీ ఎన్జీవోస్ అసోసి యేషన్ ఉద్యోగులకు తల్లి లాంటిదని, గత 74 సంవత్సరాలుగా ఉద్యోగులకు సేవలు అందిస్తున్న ఏపీ ఎన్జీవో సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి మరింత చురుకైన పాత్ర పోషించడానికి నాయకులందరు కృషి చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి పి.రమేష్ మాట్లాడుతూ సభ్యత్వమనేది ఉద్యోగికి సంఘానికి మధ్య వారద లాంటిదని నాయకత్వానికి ఉత్తేజం నిపుతుంద న్నారు. పిఆర్సి కమిటీ, బకాయిల చెల్లింపు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజే షన్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు మోషన్ ఇంక్రిమెంట్స్, 60 నుంచి 62 సం.ల ప్రభుత్వ రంగ సంస్థల గురుకుల పాఠశాలల పదవీ విరమణ పెంపు వంటి డిమాండ్లను సాధించేందుకు ఏపీ ఎన్జీవో సంఘం పూర్తి స్థా యిలో ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు. ఎన్‌జిజివో అసోసియేషన్ జగ్గయ పేట తాలూకా యూనిట్ అధ్యక్షులుగా ఆరెపల్లి కుమార్ సహాధ్యక్షులుగా బి.వెంకట్రావు ఉపాధ్యక్షులుగా ఎం.విజయ వర్ధన్ బి.పుల్లారావు పి.ధనుం జయ్ కార్యదర్శిగా టి.బాబూరావు సంయుక్త కార్యదర్శిలుగా ఎం.వామన నాయక్ కె.అశ్విని ప్రసాద్ ఎస్ కె మహబూబ్ సుభాని మహిళా సంయుక్త కార్యదర్శి గా బి.ఉషారాణి, కోశాధికారి గా వి.శివ కోటేశ్వరావు ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామకృష్ణ సహాయ ఎన్నికల అధికారి నజీరుద్దీన్ లు ప్రకటించారు. ఈ సమావేశంలో ఏపిఎన్‌జివో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సహా అధ్యక్షులు వేమూరి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం.రాజుబాబు ఆర్ శ్రీనివాసరావు కంచికచర్ల యూనిట్ అధ్యక్షులు కె.శివారెడ్డి వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారంలో రాజీలేని పోరాటం

## ఎన్‌జివో నేతలు డి.ఎస్.ఎన్.రెడ్డి, పి. రమేష్

# శ్రీచైతన్య పాఠశాలలో ఉత్సాహవంతంగా సోషల్ వీక్ సెలబ్రేషన్స్







**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలోని " భారత రాజ్యాంగ దినోత్సవాలలో " దినోత్సవాలలో భాగంగా భారత రాజ్యాంగం ప్రా ధాన్యాన్ని తెలియజేస్తూ, సోషల్ వీక్ సెలబ్రేషన్స్ నిర్వహించి మార్క్ అసెంబ్లీ ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కలిగించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడతూ మన రాజ్యాంగం మన గౌరవం ఒకటే దేశం, ఒకేటే రాజ్యం, ఒకటే కల, బలమైన దేశం, బలమైన రా జ్యాంగం. మన సముదాయమే మన బలం. స్వేచ్ఛ, ఐకమత్యం అనేది రాజ్యాంగం వలనే సాధ్యము. న్యాయ, సాంఘిక, ఆర్థిక స్వేచ్ఛా భావన, భావ ప్రకటన, నమ్మకం, విశ్వాసం, గౌరవం, సమానత్వం, సౌభ్రాతృత్వం, వ్యక్తిహోదా, జాతి ఐక్యత, సమగ్రతను పెంపొందించి రాజ్యాంగ గౌరవాన్ని పెంపొందించడం మనందరి కర్తవ్యం అని ఉద్ఘాటించారు. సోషల్ వీక్ సెలబ్రేషన్స్ లో భాగంగా మాక్ అసెంబ్లీ పిల్లల కోసం రూపొందించిన భారతరాజ్యాంగం ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్క్ అసెంబ్లీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసి 175 నియోజవర్గాల నుంచి విద్యార్థులు అసెంబ్లీలో పాల్గొనాలని సూచించారు. దీనిలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫుడ్ ఫెస్టివల్, విచిత్రవేషధారణలు ధరించి అందరికి ఆపక్తి కలిగించేలా ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ జి.యం. యం.మురళి కృష్ణ, ఆర్.ఐ జె.రాజేష్ బాబు, ఇన్‌చార్జులు, ఉపాధ్యాయులు పాల్గొని రాజ్యాంగ ప్రాధాన్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు.





# భక్తిలో క్రమ శిక్షణ నేర్పే దీక్ష అయ్యప్ప దీక్ష

## ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** 41 రోజుల కఠోర నియమాలతో చేసే అయ్యప్ప స్వామి దారి మండల దీక్ష ఆధ్యాత్మిక మార్గంలో క్రమ శిక్షణను అలవాటు చేస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్ అభిప్రాయపడ్డారు. మనిషిలోని కామ, క్రోద, లోభ, మధమాత్సర్యాలను దూ రం చేస్తుంది. సమాజంలో మనిషికి ప్రత్యేక విలువ తీసుకువస్తుందని తెలి పారు. శనివారం అవనిగడ్డలో నాగ మణికంఠ అయ్యప్ప పీఠంలో నిర్వహిం చిన లేబాక శ్యామ్ స్వామి ఏర్పాటు చేసిన సద్ధి కార్యక్రమానికి హాజరయ్యారు. గురు స్వామి శ్రీ పుట్ట శీను స్వామి ఆధ్వర్యంలో మధ్యాహ్నం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప దీక్షదారులకు శుభాకాంక్షలు తెలియజేసి, గురు స్వామి పుట్ట శీను స్వామిని సత్కరించారు. ఈ సందర్భంగా ఈ అయ్యప్ప దీక్ష భక్తి మార్గంలో ఎంతో ఉత్కృష్టమైనది. ఆ హరిహర పుత్రుడి దయ వల్ల లోకం శుభిక్షంగా ఉండాలి అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ కార్పోరేషన్ డైరెక్టర్ నల్లగోపుల చలపతి, రోడ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అయజ్ వర్మ ఠాకూర్, బొలియాశెట్టి శ్రీకాంత్, సందు పవన్, రావుల రాజేంద్రప్రసాద్, తోట సాయి, ఎలిశెట్టి రామకృష్ణ,బండ్రెడ్డి హరి, జొన్నకూటి ఉదయ భాస్కర్, సుంకర సాంబశివ రాయల్, గాడి కిరణ్, కమ్మిలి సాయి భార్గవ తదితరులు పాల్గొన్నారు.



## యార్లగడ్డ కృషితో..

## ఇండ్లాస్ శాంతి వన్‌కు బస్సు సౌకర్యం

**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలోని నున్న గ్రామ సమీపం లో ఉన్న ఇండ్లాస్ శాంతివన్ మానసిక చికిత్సలయం కు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కృషితో ఆర్టీసీ బస్సు సౌకర్యం కలిగింది. నెలరోజుల క్రితం ఇండ్లాస్ శాంతి వనంలో జరిగిన కార్యక్రమం లో ఎమ్మెల్యే వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ శాంతి వన్ కు వచ్చే రోగులు వారి సహాయకులకు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విజయవాడ నుంచి ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయాలని ఇం డ్లాస్ శాంతివన్ చైర్మన్ డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావుకు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన యార్లగడ్డ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణతోపాటు ఇతర అధికారులతో మాట్లాడి విజయవాడ సిటీ టెర్మినల్ నుంచి ఆర్టీసీ బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే కోరిక మేరకు విజయవాడ సిటీ బస్సు టెర్మినల్ నుంచి నున్న గ్రామంలోని ఇండ్లాస్ శాంతివన్ వరకు సిటీ బస్సు రూట్ నెంబర్ 48ఐ శనివారం ఉదయం నుండి ప్రారంభించారు. ఈ బస్సు సర్వీస్ ఉద యం, సాయంత్రం వేళల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. ఈ సర్వీస్ నున్న మోడల్ హౌసింగ్ కాలనీ, వికాస్ కాలేజీకి వెళ్లేవారికీ ఉపయో గకరంగా ఉంటుంది. ఈ బస్సుకు నున్న కొటకట్ట సెంటర్ లో సొసైటీ చైర్మన్, టీడీపీ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ పామర్తి శ్రీనివాస రావు, టీడీపీ గ్రామ కార్యదర్శి మాదు శివరామ ప్రసాద్ తదితరులు స్వా గతం పలికారు. నున్నకు ప్రత్యేకంగా బస్సు సర్వీసు ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావుకు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, అధికారులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999